Mana Telangana Dt 19/10/16.

## మెట్రో మార్గాల్లో రోడ్ల మరమ్మతులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

- మేయర్ రామ్మోహన్
- నగరంలోని పలు ప్రాంతాల్లో పరిశీలన
- మరమ్మతులు నాణ్యంగా ఉన్నాయని అభినందన




వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో..


## మెట్రో మార్గాల్లో రోడ్ల మరమ్మతులను

# త్వరితగతిన పూర్తి చేయాలి






- మేయర్ బొంతు రామ్మోహన్

మన తెలంగాణ/సిటీబ్యూరో

మెట్రోరైల్ నిర్మాణ మార్గాల్లో రోడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. మంగళవారం ఖైరతాబాద్ మెట్రో స్టేషన్, రాజీవ్‌గాంధీ విగ్రహం, పెద్ద దేవాలయం, మాదాపూర్ మెట్రోస్టేషన్, జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ – 36 ప్రాంతాల్లో మేయర్, హైదరాబాద్ మెట్రోరైల్ ఎం.డి. ఎన్‌విఎస్‌రెడ్డి, ఇతర అధికారులు పర్యటించారు. నీరు నిలించే ప్రాంతాల్లో పవర్ బ్లాక్స్(సిమెంట్ బ్రిక్స్)తో రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ ఎన్‌విఎస్‌రెడ్డి వివరించారు.

వర్షపు నీటి డ్రెయిన్లు లేకపోవడం, ఎక్కువ సంఖ్యలో నీరు నిలించే ప్రాంతాలు ఉండటంతో రోడ్లు దెబ్బతిన్నయని తెలిపారు. మేయర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయడాన్ని అభినందించారు. వర్షపు నీటి డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. త్వరతిగతిన పనులు పూర్తి చేయాలని మేయర్ ఎన్‌విఎస్‌రెడ్డికి సూచించారు.